

# అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శనివారం 22 అక్టోబర్ 2022 పేజీలు : 04


# ఇళ్ల నిర్మాణాలలో నిర్లక్ష్యాన్ని సహించను

- కేటాయించిన లక్ష్యాలను చేరుకోకపోతే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**

ఇళ్ల నిర్మాణాలలో నిర్లక్ష్యాన్ని సహించనని, వెంటనే వేగవంతంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, పిఎంఎవై కింద మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలపై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డిఇలు, ఏఈలు, సంబంధిత జిల్లా, మండల క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కా న ్ఫ ెం ర ెన్ ్స నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిఎం ఆవాస్ యోజన కింద పెండింగ్ ఉన్న హౌసింగ్ రిజిస్ట్రేషన్ల జాబితాను ౕ ని ఎ ా ం ౕ ం సాయంత్రంలోగా, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు పంపించాలన్నారు. ఇందులో కొన్ని మృతి చెందిన కేసులు, మైగ్రేషన్‌కు సంబంధించి ఉన్న లబ్దిదారులను రుజువులతో సహా పంపించాలని, అట్టి వివరాలు పంపించకపోతే తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంబంధిత హౌసింగ్ అధికారులక షోకాజ్ నోటీసులుకూడా జారీ చేసేందుకు వెనకాడవద్దన్నారు. శనివారం సాయంత్రంలోగా ఇళ్ల రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలన్నారు. ఇళ్లు అవసరం లేని వారి నుంచి మాకు అవసరం లేదని రాతపూర్వకంగా తీసుకుని 90 రోజుల్లో ఇంటి పట్టాల కోసం దరఖాస ఉత చేసుకున్న వారికి వాటిని కేటాయించాలన్నారు. ఇళ్ల మ్యాపింగ్, రిజిస్ట్రేషన్లు చేసి స్టేజి అప్‌డేషన్ చేయాలని, ఇళ్ల నిర్మాణంలో ఏవైనా సమస్యలు ఉంటే స్థానికంగా మాట్లాడి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో చేపడుతున్న గృహ నిర్మాణాల ఏజెన్సీలతో మాట్లాడి నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న వివిధ భవన నిర్మాణాల పనులను 100 శాతం పూర్తయ్యేలా సంబంధిత జిల్లా అధికారులు, మండల, డివిజన్, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్లతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి కేశవనాయుడు, జిల్లా పరిషత్ సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ఎహసాస్‌బాషా, ఎపిఎస్పీడిసిఎల్ ఎస్‌ఈ నాగరాజు, పబ్లిక్ హెల్త్ ఎస్‌ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న విషజ్వరాలు

- భయపెడుతున్న డెంగ్యూ!
- కర్నూల్, బెంగుళూరుకు ఎక్కువ కేసులు
- ఆర్థికంగా చితికిపోతున్న బాధితులు
- పట్టించుకోని అధికారయంత్రాంగం

**నల్లమాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త,**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విషజ్వరాలు, సీజనల్ వ్యాదులు విజృంభిస్తున్నాయి. ఇప్పటికే ఆసుపత్రుల చుట్టు ప్రతిరోజు వందల సంఖ్యలో రోగులు తిరుగు తున్నారు. ప్రతి ఏటా చాలామంది డెంగ్యూ బారినపడి ముప్పతిప్పలు పడడం, మరికొంత మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నా జిల్లాలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వ వైద్యశాలల్లోనే డెంగ్యూ చికిత్సలు చేస్తామని భరోసా కల్పించలేకపోతున్నారు. దీంతో డెంగ్యూ సోకిన వారు జిల్లాలోని ప్రభుత్వ అసుపత్రులను ఆశ్రయించి ప్రాణాలను కోల్పోవడం కన్నా అప్పులు చేసి అనంతపురం,కర్నూల్, బెంగుళూరు తదితర పట్టణాలకు వెళ్లి చికిత్సలు చేయించుకోవడం మిన్న అంటూ చికిత్సల కోసం పట్టణాలకు వెళ్తున్న పరిసి ్థతి జిల్లాలో కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 80 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు వాటి పరిధిలో 594 ఉప కేంద్రాలున్నాయి. ఆదే విధంగా 15 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు 19, ఏరియా ఆసు పత్రులు రెండున్నాయి. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రులు ఉన్నాయని ఆరోగ్య శాఖ చేప్తున్నప్పటికీ రోగులు మాత్రం దినదినాభివృద్ది చెందు తున్నారన్న విమర్శలున్నాయి. ఏరియా ఆసుపత్రుల్లో డెంగ్యూ నిర్ధారణ చేసే ఎలీసా పరీక్షలు జరుతుతున్నాయని నిర్ధారణ అనంతరం మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని వైద్యఆరోగ్య శాఖ అధికారులు చెప్తుతున్నారు. గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు పడతుండడంతో వర్షపు నీరు గ్రామం బయటికి వెల్లాల్సి వుండగా గ్రామ మధ్యలోనే నీళ్ళు పేరుకుపోయి ఎక్కడికక్కడే మురికినీటిగుంతలుగా మారాయి. వీటి వల్ల దోమలు వృద్ది చెంది గ్రామాల్లో జర్వరాల బారి పడుతుండడంతో ప్రభుత్వ, ప్రైవేట్ అసుపత్రులు కిటకిటలాడుతు న్నాయి. అక్కడ జ్వరాలు తగ్గకుండ పోతే ప్రైవేటు పెద్ద అసుపత్రులకు పంపుతున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వైద్యులు రక్త పరీక్షలంటూ పేదల నుంచి వేలకు వేల రూపాయాలు దండుకుంటున్నా రు. ఏ ప్రాంతంలోనైనా మలేరి యా,డెంగ్యూ జ్వరాలతో మృత్యువాత పడితే తప్ప వైద్య ఆరోగ్య శాఖ స్పందించని పరిస్థితి జిల్లాలో ఉందన్న విమర్శలు లేకపోలేదు. గ్రామాల్లో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే విషయాన్ని ముందస్తుగా గుర్తించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ముందస్తు చర్యలు ఉండడటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆరోగ్య శాఖ అధికారులు ఇంటి పరిశరాలు అపరిశుభ్రత వల్ల ప్రజలకు కలిగే నష్టాలు, ఇబ్బలను పై అధికారులకు తెలియజేసిన పాపాన పోలేదు. అనారోగ్యంతో గ్రామాల్లో ఎవరన్నా మృత్యువాత పడితే తప్ప ఆరోగ్య శాఖ అధికారుల ఆ గుంతలపై తూ.తూ మంత్రంగా లార్వ నివారణ మందులు చల్లుతారే తప్ప గుంతలను పూర్తిగా మూసి వేయించే పరిష్కారం ఏ ఒక్క అధికారికి, ప్రజాప్రతినిధులకు రాలేదు. గత కొద్ది రోజల నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతోపరిశరాలు అపరిశుభ్రత వల్ల చుట్టు వున్న ఇల్లలో అనునిత్యం ఎవరో ఒకరు వ్యాధుల భారిన పడివుంటామని భాధితులు గోడు వెల్లగోసుకుంటున్నారు. దీంతో అక్కడ దోమలు వృద్దిచెంది వ్యాదులు కూడ ప్రభలుతున్నాయి. తీవ్ర దుర్గంధంతో ప్రజలు జీవన విధానానికి అసౌకర్యం కల్పిస్తున్నాయి. దీంతో గ్రామాల్లో పారిశుద్యం పడకేయడంతో అపరిశుభ్రత నెలకొని వ్యాదులు ముదురుతున్న సంబంధిత శాఖల అధికారులు స్పందిచక పోవడం దారుణమని ప్రజలు వాపోతున్నారు. విషజ్వరాలు, సీజనల్‌వాద్యులు, డెంగీజ్వరాల భారినపడి చాలామంది ఆసుపత్రుల పాలయ్యారు. ఇంత జరుగుతున్న వైద్యఆరోగ్యశాఖ నిమ్మకునీరెక్కినట్లు వ్యవహారిస్తోందని ఆరోపణలు వినుపిస్తున్నాయి. పత్రికల్లో వార్తలు ప్రచురించినప్పుడు మాత్రం హడావిడిగా గ్రామాల్లోకి వెళ్లి రక్తనమూనాలు సేకరించి తూతూమంత్రంగా వైద్యచికిత్సలు అందిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమౌతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన ఆరోగ్యశాఖ, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ అపరిశుభ్రమైన గుంతలను పర్యవేక్షించి శాశ్వతమైన చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈ క్రాప్ బుకింగ్‌లో తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవు

## - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్





సమావేశంలోమాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ , హాజరైన వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఈ క్రాప్ బుకింగ్‌ను క్షేత్ర స్థాయిలో తప్పుగా నమోదు చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం న్విహించారు. ఈ సమావేశంనందు కలెక్టర్‌తో పాటు జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రమణారెడ్డి, డిసిసిబి ఛైర్‌పర్సన్ లిఖిత, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాను క్షేత్ర స్థాయిలో రామగిరి, కొత్తచెరువు మండలాల్లో పర్యటించినప్పుడు రైతుల పొలాల్లో సాగు చేసిన పంటలు కాకుండా ఇతర పంటలు నమోదు చేయడం గుర్తించామని, ఇలాంటి తప్పులు జరగకుండా ఈ క్రాప్ బుకింగ్‌ను నిజాయితీగా చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్‌లో తప్పులు జరిగితే ఆ మండలాల్లో మళ్ళీ రీ సర్వే చేయాలని చెబుతున్నారని, ఈ సర్వే జరిగినా రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేసి రైతులకు ఉత్తమ సేవలు అందించాలన్నారు. కొన్ని వేల ఎకరాల పంటలను ఈ క్రాప్ చేయడం జరిగిందని, తద్వారా ప్రభుత్వ పథకాల అమలు, భవిష్యత్తు ప్రణాళికలకు సులభతరం అవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను శాస్త్రవేత్తల సూచనలు, సలహాల మేరకు రైతుల వద్దకు తీసుకెళ్ళాలని, రైతులు రసాయనిక ఎరువులను పరిమితికి మంచి వాడకూడదని, మంచి వ్యవసాయ సాగు పద్ధతులు పాటించాలన్నారు. భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా పంటకు అవసరమైన ఎరువుల మోతాదు గుర్తించి వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను సందర్శించాలన్నారు. అంనతరం జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని పలు మార్కెట్ యార్డులలో కంపచెట్లు పెద్దఎత్తున పెరిగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మార్కెట్ యార్డుల నిర్మాణం చేపట్టిందని, మార్కెట్ యార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కంపచెట్లు తొలగించి రైతులు మార్కెట్ యార్డుకు వచ్చే విధంగా ప్రోత్సహించాలన్నారు. వచ్చే వారం పదిరోజులలో మార్కెట్ యార్డు ఛైర్మన్‌లు, కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించాల న్నారు. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల వేరుశనగ, ఇతర పంటలు దెబ్బతిన్నాయని, పంటనష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. రబీ సీజన్ నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సుబ్రమణ్యం, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, సిరికల్చర్ జెడి పద్మమ్మ, జిల్లా అగ్రికల్చర్ ట్రేడ్‌అండ్ మార్కెటింగ్ అధికారి నరసింహామూర్తి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ అశ్వర్థనారాయణ నాయక్, కదిరి వ్యవసాయపరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సంపత్‌కుమార్, ఎపిసీడ్స్ డిఎం ధనలక్ష్మి, మార్క్‌ఫెడ్ డిఎం గీతమ్మ, ఎల్‌డిఎం సాయినాథ్ రెడ్డి, ప్రొగ్రెసివ్ ఫార్మర్స్ కేశవ్ రెడ్డి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు,ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదాం

- అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్
- జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పోలీసుల త్యాగమయ విధులు
- కరోనా కట్టడి విధుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయలేదు.. ఎనలేని సేవకు వెనుకాడలేదు
- అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినం



పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న పలువురు అధికారులు →



**అనంతపురం క్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త**

స ౕ వ ా జ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్, జిల్లా ఎస్పీ పక్కీరప్పలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలోని అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుంచి డిఐజి ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. అనంతపురం రేంజ్ డిఐజి మాట్లాడుతూ.. పోలీసు తాగాలను గుర్తించుకునే



రోజు. 1959 సంవత్సరంలోమన దేశ బలగాలు, చైనా బలగాలు భీకర య ఉద్దం చేశాయి. మన బలగాల్లోని 10 మంది అసువులు బాశారు. అప్పటి నుంచి సంస్మరణ దినం జరుపుకుంటున్నామ న్నారు. ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి మాట్లాడుతూ.. 1959 సంవత్సరంలో ఇదే రోజు అనగా అక్టోబర్ 21న లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగామన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నంఉచి అమరులైన వారి జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు, పోలీసు అమరవీరులసంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో కూడా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా అసువులు బాసిన మిగతా 4 లో



# అమరవీరుల స్ఫూర్తితో విధులలో పునరంకితులమౌదాం

## - జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్



అమరవీరుల సంస్మరణ సభలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్



అమరవీరులకు గౌరవ వందనం చేస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్‌లు

**పుట్టపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

స ౕ వ ా జ భద్రత, రక్షణ కోసం విధి నిర్వాహణలో ఎందరో పోలీసులు ఎన్నో త్యాగాలు చేసి సేవలు అందిస్తున్నారని, ఈ క్రమంలో ప్రాణాలు వదిలిన ప్రతి అమర పోలీసులకు నివాళులర్పిస్తూ వారి స్ఫూర్తితో విధులలో పునరాంకితులమౌదామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాల పునర్విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన శ్రీసత్యసాయి జిల్లాలో తొలిసారిగా ధర్మశాలలోని పోలీసుల కార్యాలయం నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ మాట్లాడుతూ, 1959వ సంవత్సరంలో అక్టోబర్ 21 ఇదే రోజు మన దేశ బలగాలు, చైనాబలగాలకు జరిగిన భీకర యుద్ధంలో మన బలగాల్లోని 10 మంది వీరసైనికులు అసువులు బాసారని, అప్పటి నుండి దేశ వ్యాప్తంగా సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలియజేశారు. విధి నిర్వాహణలో ఎన్నో త్యాగాలు చేసి అసువులు బాసిన ప్రతి అమరవీరునికి నివాళులర్పిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా 2021-22 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడుతూ, 264 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం చేశారని, అందులో మన రాష్ట్రంలో 08 మంది ఉన్నారన్నారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరోనా కష్టకాలంలోని రెండేళ్ళలో 15 మంది పోలీసులు అసువులు బాసారన్నారు. వీరందరికీ పేరు పేరున జోహార్లు అర్పిస్తున్నామని, వీరి త్యాగాలు మరువలేనివని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని ఎస్‌పి కోరారు. జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో అసాంఘిక శక్తుల అణచివేతలో ప్రాణాలుసైతం ఫణంగా పెట్టారని, ఇటీవల వచ్చిన వరదల్లో సైతం పోలీసులు అద్భుతమైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందేలా పోలీసు శాఖ ప్రతిష్ట పెరిగేలా పని చేయాలని కోరారు. ఈ వారోత్సవాలను అక్టోబర్ 21 నుండి 31 వరకు జరుపుకోవడం జరిగిందని, ఇందులో భావిభారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు, పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధినిర్వాహణలో పోలీసులు వినియోగించే ఆయుధ సామాగ్రి గురించి వివరించి, ఆసక్తి పెంపొందించడం, పోలీసుల నిబద్ధత, కార్యదీక్ష పట్ల చైతన్య పరచడం, పోలీసు అమరవీరుల స్ఫూర్తితో అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని సమీక్షించి వారి శ్రేయస్సు గురించి కృషి చేస్తూ ఎన్నో ప్రజా సేవా కార్యక్రామలను జిల్లా అంతటా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక శక్తుల పీచమణచడం, మహిళల భద్రత, ఎస్‌సి, ఎస్‌టి, వర్గాల సమస్యల పరిష్కారం, ఫ్యాక్షన్ కట్టడి, డయల్ 100, దిశయాప్, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం, అఫెండర్ సర్వలేన్స్, క్రైంఅగినెస్ట్ ఉమెన్ తదితర నేరాల నియంత్రణ పోలీసులు వహిస్తున్న పాత్రను ఎస్‌పి వివరించారు. ముఖ్యంగా పండుగల సమయాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఎంతో ఉల్లాసంగా గడుపుతుంటే పోలీసులు మాత్రం తమ విధులకు అంకితమై విధినిర్వాహణలో నిమగ్నమౌతున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా పోలీస్ అమరవీరుల కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి రాకేష్, పలువురు డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయసిబ్బంది, మరియు పోలీసు సిబ్బంది, నగరంలోని వివిధ పాఠశాలల పిల్లలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం... చదువులకు తీవ్ర ఆటంకం...!

### హెచ్‌ఎంలు వద్దని చెబుతున్న వినని పలు ఉపాధ్యాయ సంఘాలు
### చూసిచూడనట్లు వ్యవహారిస్తున్న ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త**

**విద్యార్థుల చదువుకు ఆటంకం కల్గకుండా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే. కానీ పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రధానోపాధ్యాయులు మాటలను బేఖాతర్ చేస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తూ చదువులకు తీవ్ర ఆటంకం కల్గిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో గత మూడున్న నెలలుగా ఇదే పరిస్థితి నెలకొనడం గమనార్హం.**





వచ్చే ఎడాది మార్చిలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ (అనంతపురం, కడప, కర్నూల్) ఎన్నికలు జరుగునున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ఎన్నికల్లో పోటీ చేయడానికి పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోటీ చేస్తున్నారు. మరి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఇతరులకు మద్దతు ఇచ్చి ప్రచారం మొదలుపెట్టారు. తమ అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవడానికి ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మద్దతు తెలియజేస్తున్న ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకుల్లోని కొందరు గత మూడున్నర నెలలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఉన్నత పాఠశాలల పనివేళల్లో వచ్చి కరపత్రాలు ఇచ్చి ప్రచారం చేస్తున్నారు. అలాగే ఓటరుగా నమోదు చేసుకోవాలని సంబంధిత ఫారాలు కూడా అందజేస్తున్నారు. అంతే కాకుండా ప్రధానోపాధ్యాయుల గదిలో అందరి ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ఏమి చేయబోతున్నారో వాటిని తెలియజేస్తూ చదువులకు గంటల కొద్ది ఆటంకం కల్గిస్తున్నారు. ఇలా ఒక రోజు ఒక ఉపాధ్యాయ సంఘం నాయకులు వస్తే, మరొక రోజు మరొక ఉపాధ్యాయ సంఘం నాయకులు వచ్చి చదువులకు ఆటంకం కల్గిస్తున్నారు. అంతే కాకుండా ఆయా హెచ్‌ఎంల అనుమతి లేకుండా ఆయా పాఠశాలల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కరపత్రాలు, చిన్న చిన్న పోస్టర్లు అతికిస్తుండటం గమనార్హం. ఇలా చేయకూడదని హెచ్‌ఎంలు చెబుతున్నప్పటికీ వారి మాటలనే ఏమాత్రం పట్టించుకోకుండా ముందుకెళ్తున్నారు. ఈ విషయాలకు సంబంధించిన ఫోటోలు ఆయా వాట్సాఫ్ గ్రూపుల్లో చక్కెర్లు కొడుతున్నప్పటికీ సంబంధిత ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడినట్లు వ్యవహారించడం గమనార్హం. ఈ ఎన్నికలు పూర్తి కావడానికి ఇంకా ఐదు నెలల సమయం వుంది. నవంబర్ 2వ తేదీ నుంచి ఎఫ్‌ఏ-1 పరీక్షలు కూడా జరగనున్నాయి. ఇలా ప్రతి మూడు నెలలకు ఒక సారి ఇలాంటి పరీక్షలు జరుగుతాయి. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కూడా ఏప్రిల్ లేదా మే నెలలో జరిగే అవకాశం వుంది. అయితే ఉన్నత పాఠశాలల్లో మాత్రం ప్రస్తుతం జరుగుతున్న తరహాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొనసాగితే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం వుంది. ఈ పాఠశాలల్లో చదువుతున్నది పేద విద్యార్థులే అన్న విషయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ గుర్తించి ఇక నుంచి పాఠశాలల పని వేళల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

### పాఠశాల పనివేళల్లో ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటాం: డీఈవో కె.శామ్యూల్

పాఠశాల పని వేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. గత మూడున్నర నెలల్లో పాఠశాల పనివేళల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు ఫోటోలతో సహా ఆధారాలు తమ దృష్టికి తీసుకు వస్తే విచారించి చర్యలు తీసుకుంటాం. కేవలం భోజన విరామం, పాఠశాల పనివేళలు ముగిసిన తర్వాత ప్రచారం చేసుకోవచ్చు. ఆ విధంగా విద్యాశాఖ కమీషనర్ నుంచి ఆదేశాలు వచ్చాయి. కమీషనర్ ఆదేశాలు ఉల్లంఘిస్తే బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

# గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



వివరాలు అడుగుతున్న సబ్‌కలెక్టర్

**లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలోని గ్రామ సచివాలయం-1, రెవెన్యూ కార్యాలయా న్ని పెనుకొండ సబ్‌క లెక్టర్ కార్తీక్ శుక్రవా రం తనిఖీ చేశారు. మొదట రెవెన్యూ కార్యాలయంను సందర్శించి ఉద్యోగుల పనితీరు, రికార్డులను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్య పరిష్కరించాలని తెలియచేశారు. అనంతరం లేపాక్షిలోని గ్రామ సచివాలయం-1ను సందర్శించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారుల తో చర్చించారు. ముఖ్యంగా మహిళా పోలీసు, డిజిటల్ అసిస్టెంట్, వైద్య ఆరోగ్య, సర్వేయర్, తదితర ఉద్యోగుల తో చర్చించారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియచేసే ప్రతులను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు, అధికారులు వున్నారు.

## 25 నుండి మొబైల్ ఆధార్ క్యాంపులు

**లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా ఈ నెల 25 నుండి 31వతేదీ వరకు మొబైల్ ఆధార్ క్యాంపులు జరుగుతాయని ఎంపిడిఓ నరసింహనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2010 నుండి 2016 మధ్యకాలంలో జరిగిన ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చాలా వరకు అ డ్రస్సు ప్రూఫ్ పెట్టకుండా అప్‌లోడ్ చేశారన్నారు. అయినప్పటికి ఆధార్ జనరేట్ అయ్యాయని తెలిపారు. అయితే ఇంకను అడ్రస్సు లేదా ఇతర తప్పులు వున్న వాటిని ఆధార్ అప్‌డేట్ చేసుకోవడానికి మొబైల్ ఎన్‌రోల్‌మెంట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 25వతేదీన లేపాక్షి-2, 26న లేపాక్షి-3, 27న లేపాక్షి-1, 28న కంచిసము ద్రం, 29న కల్లూరు, 31న చోళసముద్రం సచివాలయాల్లో మొబైల్ ఆధార్‌కా ్యంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు.

# చేనేత కార్మికులకు వంద యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలి

### - రాష్ట్ర చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జి. మధు



మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షులు జి. మధు

**రాయదుర్గం, అకో బర్ 21 ప్రభాతవార్త :** పట్టణంలో అత్యధిక శాతం గార్మెంట్స్ రంగం తరువాత చేనేత రంగపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు దాదాపు రెండు వేల కు పైగా ఉన్నాయి. ముఖ్యంగా హ్యాండ్ ల్యూమ్స్ ద్వారా చీరలు నేసే కుటుంబాలు అత్యధికంగా ఉన్నాయి. అయితే ఈ హ్యాండ్ ల్యూమ్స్ కుటుంబాలకు జీవో నెంబర్ 291 ను 2008 అప్పటి ప్రభుత్వం 100 మూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలని జివోను విడుదల చేసింది. అయితే రాయదుర్గం విద్యుత్ శాఖ అధికారులు మాత్రం హ్యాండ్లూమ్స్ చేనేత కార్మికుల కుటుంబాలకు ఏ ఒక్క హ్యాండ్లూమ్ చేనేత కుటుంబాలకు పై తెలిపిన జీవో ఆధారంగా ఉచిత విద్యుత్‌ను అందించిన దాఖలాలులేవు. ప్రభుత్వం అమలు చేసిన జీవోను రాయదుర్గం విద్యుత్‌శాఖ అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. హ్యాండ్లూమ్ స చేనేత కార్మికులకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని జీవో ఇచ్చినప్పటికి నేటికి రాయదుర్గం పట్టణంలో ఒక్క హ్యాండ్లూమ్ చేనేత కుటుంబానికి ఉచిత విద్యుత్ ఇవ్వకుండా పూర్తిగా వారితో విద్యుత్ బిల్లులు అధికారులు కట్టించుకోవడాన్ని ఏపి చేతనే కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. జిల్లాలో ధర్మవరం, ఉరవకొండ, యాడికి, తాడిపత్రి తదితర మండలాలలో 100 యూనిట్ల వరకు హ్యాండ్ ల్యూమ్స్ చేనేత కుటుంభాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని మరి రాయదుర్గం విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ఎందకని హ్యాండ్ ల్యూమ్స్ చేనేత కార్మికులకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం లేదని ప్రశ్నించారు. హ్యాండ్లూమ్స్ చేనేత కుటుంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని జీవో విడుదల చేసి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఉచిత విద్యుత్ అమలు చేయకోవడం శోచనీయమన్నారు. జీవో ఆధారంగా విద్యుత్ శాఖ అధికారులు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ చేనేత కార్మికులకు అమలు చేయాలన్నారు. లేని పక్షంలో దశల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# ఆటలతో విద్యార్థుల ప్రతిభ



సోమలాపురం పాఠశాలలో గేమ్స్ ప్రారంభిస్తున్న సర్పంచు



సిద్దాపురం పాఠశాలలో గేమ్స్ ఆడుతున్న విద్యార్థులు

**డి.హీరేహాళ్ అక్టోబరు 21 ప్రభాతవార్త** విద్యార్థుల్లో క్రీడలతో ప్రతిభతో పాటు మానిసి కోల్లాసం ఎంతో అవసరమని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సోమలాపురం సర్పంచు సుదర్శన్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండలంలోని హెచ్.సిద్దాపురం, సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలోని ఆటస్థలంలో విద్యార్థుల పాల్గొనే కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడలను ప్రారంభించి విద్యార్థుల్లో ఉత్సాహన్ని నింపారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గం స్థాయిలో జరిగే క్రీడల పోటీల్లో విద్యార్థులు ప్రత్యేక ప్రతిభచూపి అన్ని ఆటల పోటీల్లో విజయం సాధించాలని సర్పంచు, ఉపాధ్యా బృందం విద్యర్థులకు సూచించారు. ఈ క్రీడలను విద్యాకమిటీ ఛైర్మెన్ సురేష్, ఆయా పాఠశాలల ఉపాధ్యా బృందంతో కలిసి వారు క్రీడలను ప్రారంభించారు. పాఠశాలల క్రీడల ఎంపిక కోసం మండల పరిధిలో ఉన్నత పాఠశాలల నుండి బెస్ట్ ముగ్గురు వంతున అండర్ 14, అండర్ 17 బాల, బాలాకలను ఈ క్రీడలకు ఎంపిక చేసుకున్న విద్యార్థులతో ఈ ఆటలు ఆడించారు. ఆయా పాఠశాలల్లో క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనపరచిన పలువురు విద్యార్థులు తాలూకా స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ క్రీడల్లో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతరాయుడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వైద్య విధానం



రోగులకు చికిస్తలు అందిస్తున్న వైద్యసిబ్బంది

**డి.హీరేహాళ్ అక్టోబరు 21 ప్రభాతవార్త :** కుటుంబ వైద్య విదానంతో గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలకు వైద్యం అందించడం జరుగుతుందని డి.హీరేహాళ్ పీహెచ్ సీ వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండలం మలపనగుడి గ్రామంలో సర్పంచు రుద్రేష్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి అందించే వైద్యం గురించి ప్రజలకు తెలిపి చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 104 మొబైల్ వైద్య యూనిట్ ద్వారా నిర్ణనించిన రోజుల్లో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి గర్భిణిలు, బాలింతలు, చిన్న పిల్లలకు, కిశోర బాలికలకు, పాఠశాలల విద్యార్థలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరుగుతుందని ఆయన గ్రామస్తులకు తెలిపారు. ఈ నేపథ్యంలో 30 సంవత్సరాలు పైబడిన వారికి బీపీ, షుగర్, క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం, ఇంటిలోని మంచానికే పరిమితమైన రోగులకు, ఆరోగ్యశ్రీ ద్వారా చికాత్స పోందిన రోగులకు ఇంటి వద్దకే వైద్య బృందం వెళ్ళి ఆరోగ్య వివరాలు విచారించి చికిత్సలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రం ద్వారా వివిధ వ్యాధులకు సంబందించిన 67 రకాల మందులు, 14 వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు ఇంటి వద్దనే వైద్యం అందేలా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చిందని వైద్యాధికారి తెలిపారు. ఇందులో ఎంపీహెచ్‌ఈఓ రాజశేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు శాంతకుమారి, జ్ఞానేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు రమణ, శివ, ఎంఎల్‌హెచ్‌పీలు మల్లిక, జోహారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ



వైకాపా నాయకులచే విద్యార్థులకు స్కూల్ మెటీరియల్ వితరణ

**డి.హీరేహాళ్ అక్టోబరు 21 ప్రభాత వార్త :** మండలంలోని పులకుర్తి ఎంపీపీ పాఠశాలలో ప్రధా నో పాధ్యాయులు మోహ న్‌బాబు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు కాలువ తిమ్మారెడ్డి తన సొంత నిధులతో విద్యార్థు లకు నోటు పుస్త కాలు, పెన్నులు, పెన్సిళ్ళు, స్కేలు వితరణ చేశారు. ఆయన శుక్రవారం సర్పంచు దొనప్ప, వైకాపా నాయకుడు చంద్రశేఖర్ లతో కలసి విద్యార్థులకు పంణీచేశారు. అనంతరం నాయకులు చంద్ర తదితరులు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతఇచ్చారని అందులో బాగంగా నాడు-నేడుతో విద్య సర్వతో ముఖాభివృద్ధికి తమ వంతుగా ఈ చిన్న సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఆపాఠశాల ఉపాధ్యాయబృందం, వైకాపానాయకులు మంజునాథ గైడ్, తిప్పేస్వామి, చిదానంద, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం



కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** తాడిమర్రి పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్థానిక పోలీ సులు ఎస్ఐ డి.లక్ష్మినారా యణ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ బజారులో కొవ్వొత్తుల ప్రదర్శనను నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ.. పోలీస్‌అమరవీరుల త్యాగ ఫలితమే ఈ సమాజం రక్షించబడుతోందని అన్నారు. ప్రతి ఒక్కరూ అమరవీరుల దినోత్సవాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు. కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

# నిధులు లేక అభివృద్ధి పనులు చేయలేక పోతున్నాం

### - జిల్లా పంచాయితీ అధికారికి వినతిపత్రం అందించిన సర్పంచులు



వినతి పత్రం అంద జేస్తున్న దృశ్యం

**గోరంట్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వంలో పంచాయితీలలో సర్పంచులుగా ఎన్నుకుని 18 నెలలు కావస్తున్నా ఇప్పటికి కూడా సర్పంచుల ఖాతాల్లో అందజేయాల్సిన నిధులు అందజేయడం లేదని గ్రామ పంచాయితీ నిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం జిల్లా పంచాయితీ కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డికి మండల సర్పంచులు అందరూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14, 15 ఆర్థిక నిధులు గ్రామస్థాయిలో మౌలిక వసతులకు ఏర్పాటు చేయాలని వీధిలైట్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులకు ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఆర్థిక నిధులను పక్కదోవ పట్టిందని ఈ సందర్భంగా వచ్చిన నిధులను విద్యుత్ చార్జీలకు జమా చేస్తున్నారని అయితే, పంచాయితీలలో 2వేల రూపాయలు పెట్టి ప్రతి ఒక్కరూ ఖాతా తెరవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఇప్పటికే ప్రభుత్వ ఖాతాలలో తమకు రావాల్సిననిధులు ఏ మాత్రం రాలేదని ప్రజలచే ఎన్నుకోబడిన తమపై ఎన్నో విమర్శలు వస్తున్నాయని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీలలో తమ సొంత నిధులతో వీధిలైట్లు, డ్రైనేజీ పరిశుభ్రత తదితర పనులను ఏర్పాటు చేయడం కోసం డబ్బులు వెచ్చించామని ఇంత వరకు ప్రభుత్వం ఆ డబ్బులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీళ మూర్తి, ఎంపిడిఓ రఘునాథగుప్తా, ఈఓఆర్డి మహేష్, పంచాయితీ కార్యదర్శి సతీష్, సర్పంచులు సరోజానాగేనాయక్, అశ్వర్థరెడ్డి, అనంత వెంకటరమణ, సువర్ణ అశ్వర్థరెడ్డి, సుశీలమ్మ వెంకట కృష్ణరెడ్డి, ప్రభావతిఆది, వినోద్‌కుమార్, నర్సిరెడ్డి, వాసుదేవనాయక్, శివానంద, గంగప్ప, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఆకస్మిక తనిఖీ



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

**చిలమత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** చిలమత్తూరు-1 సచివాలయాన్ని శుక్రవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై సచివాలయం ఉద్యోగులను ఆరా తీశారు. ముఖ్యంగా జగనన్న లేఅవుట్‌లో సాగుతున్న ఇంటి నిర్మాణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాలు, సాంకేతిక లోపాలతో ఆగిన ఫించన్లను సరిచేసి లబ్దిదారులకు ఏ విధంగా లబ్ది చేకూరుస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ రామ్‌కుమార్, కార్యదర్శి భాస్కర్, సచివాలయం ఉద్యోగులు కుళ్లాయిసా ్వమి, ప్రేమ్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ రాజారావు మృతి



రాజారావు (ఫైల్‌ఫోటో)

**హిందూపురం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** ప్రముఖ ప్రొఫెసర్ రాజారావు (80) అనారోగ్యంతో గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. హిందూపురం పట్టణంలోని ఎస్‌డిజిఎస్ కళాశాలలో అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘకాలం ఆయన సేవలు అందించారు. రాజారావుకు ఇద్దరు కుమారులు వున్నారు. వీరిలో ఒక కుమారుడు టెకులోడులో వుండగా మరొక కుమారుడు అమెరికాలో వున్నాడు. నేడు పుట్టపర్తిలో అంత్యక్రియలు జరగనున్నాయి. ప్రొఫెసర్ రాజారావు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎస్ఎఫ్ఐ సభ్యత్వనమోదు



సభ్యత్వనమోదు నిర్వహిస్తున్న దృశ్యం

**పరిగి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) మండలంలో మూడవ రోజు శక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని పలు కళాశాలల్లో విద్యార్థి సంఘం నాయకులు సభ్యత్వ నమోదు చేపట్టారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## 192 మద్యం ప్యాకెట్లు స్వాధీనం



పట్టుబడిన మద్యాన్ని చూపుతున్న దృశ్యం

**చిలమత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద సెబ్ అధికారులు వాహనాల తనిఖీ చేస్తుండగా బెలుగుప్ప తాండాకు చెందిన వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 192 కర్నాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కొడికొండ సెబ్ ఎస్ఐ ఓంసింహ తెలిపారు. మద్యం తరలిస్తున్న వ్యక్తితో పాటు మద య్యం, మోటర్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకుని హిందూపురం సెబ్ స్టేషన్ వారికి అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుళ్ల రవికుమార్, రాజశేఖర్, కానిస్టేబుల్ ఆశ, పాల్గొన్నారు.

## వెంకటంపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

### - పాల్గొననున్న ప్రభుత్వ విప్ కాపు

**గుమ్మఘట్ట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మండల పరిధిలోని కలుగోడు సచివాలయం-2 పరిధిలో వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వైకాపా మండల కన్వీనర్ బోయమంజునాథ్ పేర్కొన్నారు. కావున ఎంపిపి, వైస్ ఎంపిపిలు, జడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల బ్రౌచర్లను ప్రతి గడపకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అందివ్వనున్నారు.

# ఇంటింటి వైద్యం కార్యక్రమాన్ని వినియోగించుకోండి



ఇటింటి వైద్యం కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సుల్తానా

**బొమ్మనహాళ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో శుక్రవారం డాక్టర్ సుల్తానా ఇంటింటికీ వైద్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఇంటింటి వైద్యం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి వారికి గల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి అవసరమైన మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, అందుకోసం ప్రజలు వైద్యసిబ్బందితో సహకరించి ఈకార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. బొమ్మనహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శ్రీధరఘట్ట పిహెచ్‌సి పరిధిలోగల 10 ఆరోగ్య ఉప కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందుకోసం ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పబ్లిక్ హెల్త్ నర్స్ శ్రీలత, వైద్య సిబ్బంది సూపర్‌వైజర్లు, వైద్య సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు, సర్పంచు పరమేశ్వర, ఎంపిటిసి చిక్కన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిరిగేదొడ్డిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



ట్రయల్‌రన్‌తో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**గుమ్మఘట్ట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సిరిగేదొడ్డి గ్రామ సచివాయంలంలో పిహెచ్‌సి గుమ్మఘట్ట వైద్యాధికారి డా.రమేష్, సిరిగేదొడ్డి గ్రామ సర్పంచు ఉమలతతో కలిసి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ట్రయల్‌రన్ నిర్వహించి ప్రారంభించారు. వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఫ్యామిలీ డాక్టర్ విధానం గురించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ చిన్న చిన్న జబ్బులు, మాతా శిశువు తదితరాలకు సైతం వైద్యసేవలు అందించి తగిన విధంగా మందులను సైతం ఉచితంగా సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యుడు డా.జశ్వంత్, సిహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమైన టపాసులు కాల్చి పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి

### -జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### -జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్



మాట్లాడుతున్న ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్

**పుట్టపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** దీపావళిపర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణ హితమైన టపాసులు పేల్చి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో మాత్రమే టపాసులు పేల్చాలని, ముఖ్యంగా వృద్రోగులు, చిన్నపిల్లలు ఉన్న చోట ఎక్కువ శబ్దం వచ్చే టపాసులు వినియోగించరాదని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా ఫైర్, పోలీసు సిబ్బంది యొక్క నెంబర్లు అందరూ తమ వద్ద ఉంచుకోవాలని, ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగిన వెంటనే వారిని సంప్రదించాలన్నారు. పెద్దలందరూ పిల్లలు చేసే కార్యక్రమాలను నిరంతరం గమనిస్తుండాలని, వారు ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పండుగ సందర్భంగా పోలీసులు కూడా తమ పరిదిలో ఎక్కడపడితే అక్కడ టపాసుల క్రయవిక్రయాలు జరగకుండా నిఘాఉంచాలన్నారు. నివాసప్రాంతాలకు దూరంగా టపాసు విక్రయకేంద్రాలు ఉండాలని, ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే నివారించడానికి ముందుజాగ్రత్త చర్యలను సిద్ధం చేసుకోవాలన్నారు. టపాసుల దుకాణాలు కూడా అన్ని ఒకే దగ్గర ఆనుకొని ఉండకుండా ఒక్కొక్క దుకానానికి మధ్య కొంత దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఏదైనా కోణంలో ప్రమాదం సంభవించిన వెంటనే అది పక్క దుకాణంలోకి వ్యాపించకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని, తద్వారా నష్టాన్ని కూడా తీవ్ర స్థాయిలో తగ్గించుకోవచ్చన్నారు. ముఖ్యంగా పెద్దలు, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో ఎక్కడా కూడా గడ్డివాములు, పూరిగుడిసెలు ఉన్నచోట, పెట్రోల్ బంకులు, గ్యాస్ స్టేషన్లకు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కావున జిల్లా ప్రజలందరూ జాగ్రత్తలు పాటిస్తూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఎస్‌పి ఆకాంక్షించారు.

## కుటుంబ డాక్టర్ విధానంతో ఆరోగ్య భద్రత

### - ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణయ్య



కుటుంబ డాక్టర్ విధానాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), అక్టోబర్ 21, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ఆరోగ్య సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కుటుంబ డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టారని వైద్యఆరోగ్య శాఖ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణయ్య తెలియజేశారు. మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో స్థానక వైద్యులు నికేష్, జయంతిలు వైద్య బృందంతో కలసి ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా కుటుంబ డాక్టర్ విధానంలో తీవ్రమైన, సాధారణమైన ఆరోగ్య సమ్యలు, గర్భినీ స్త్రీలకు బాలింతలకు మెరుగైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. నవజాత శివువలు, చిన్నపిల్లలు, కౌమారదశలో ఉన్న వారికి, క్షయ, కామెర్లు, హెచ్ఐవి, తదితర వ్యాధుల నివారణకు, అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ మొదలైన వ్యాధులకు, కన్ను,ముక్కు, చెవి, గొంతు, దంత సమస్యలు తదితర వ్యాధులకు మెరుగైన ఆరోగ్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. కుటుంబంలో మానసికంగా దెబ్బతిన్న వ్యక్తులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి మానసిక ఆరోగ్య సమస్యలకు మెరుగైన సేవలు అందించబడుతుందని, చిన్నపిల్లల్లో పోషకాహార లోపం ఉన్నవారికి ఈ విధానం వల్ల ఎంతో ఉపయోగమన్నారు. 14 రకాల ల్యాబ్ పరీక్షలు, ఆ కుటుంబానికి 67 రకాల మందులు ఉచితగా ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కె.వి.రమణయ్య, చంద్రానాయక్, రాము, గౌరీదదేవి, రామలక్ష్మి, జీవిత ప్రమీల, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా నిర్మించిన తారు రోడ్డు



నాసిరకంగా నిర్మించిన తారు రోడ్డు

**బెలుగుప్ప, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలో దుద్దేకుంట-2 కాలువ పల్లి గ్రామాలకు సంబంధించిన తారు రోడ్డును పంచాయితీ రాజ్ నిధులతో రూ.2.44 కోట్లతో మంజూరయ్యాయి. 2021 సంవత్సరంలో కాంట్రాక్టర్ నాసిరకంగా ముడిసరుకులతో తారు రోడ్డును నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఆ గ్రామాలకు చెందిన ప్రజలు నెలరోజుల్లోనే తారు రోడ్డు పాడై పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. 2021 సంవత్సరంలో ఆ రోడ్డుకు కంకర తోలీ, రోడ్డు పనులను విడిచిపెట్టాడు. కాంట్రాక్టర్ 2022 సంవత్సరంలో 9 నెలలో రోడ్డు నిర్మించడానికి కంకర, మట్టి, దుమ్ము, ధూళితో పేరుకుపోయిన కంకర రోడ్డుపై మట్టివేసిన నీళ్లతో తిప్పాలి, కానీ అవేవి చేయకుండా కంకర తోలిన దానిపైన రోలర్ తిప్పి తారు వేసి చేతులు దులుపుకున్నారు. దీనిపై పంచాయితీ రాజ్ అధికారులతను అడుగగా మరల చేస్తామని చెప్పగా, దీనిపై జిల్లా అధికారులు చొరవ తీసుకుని ఈ తారు రోడ్డును మరల సరిగా వేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## చెత్తబుట్టల పంపిణీ



డస్ట్‌బిన్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బెలుగువ్ప, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలో తగ్గపర్తి గ్రామంలో గ్రామ సర్పంచు మౌనిక, గ్రీన్‌కో కంపెనీ అధికారులు ప్రతి ఇంటికీ తడి, పొడి డస్ట్ బిన్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి ఒక్క ఇంటిలో ఉండే తడి పొడి చెత్తను, వీటిని గ్రీన్ అంబాసిడర్లు తీసుకెళ్తారని పంచాయితీ కార్యదర్శిమమత ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిఎంట్ వెంకటనాయుడు, ఈఆర్‌డిఓ మురళీకృష్ణ, వాలెంటీర్లు, గ్రామ సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారిపల్లిలో చోరీ చేసిన దుండగులు.. కేసు నమోదు

**గోరంట్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కమ్మవారి పల్లి గ్రామంలో గురువారం రాత్రి పార్వతమ్మ ఇంటిలో రూ.60వేల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలో గురువారం రాత్రి చిన్నమ్మకథ నాటకం వేయడంతో చూడటానికి ఇంటికి తాళం వేసి వెళ్లగా తాళాన్ని పగలగొట్టి , ఇంటిలోని ఉన్న బ్యాగులో 60వేల నగదును దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

03ATP22_03ATP22.qxd 22-10-2022 PM 10:57 Page 1



# ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను రూపొందించిన పివికెకె ఐటి ఈఈఈ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ పల్లె కిషోర్

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక రుద్రం పేట, అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరంచదువుతున్న జగదీష్, ముస్కిన్‌వాలి, బాలాజీ, రాజు అనే విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా ఈఈఈ విభాగాధిపతి మహేష్ మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధి దిశగా ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడానికి వీలుగా ఈ కాలుష్య రహితట్రై సైకిల్ రూపొందించామని, ఒక్కసారి రీచార్జ్ చేస్తే 100 కిలోమీటర్లు ప్రయాణించ వచ్చుని, అలాగే దొంగతనాలు జరగకుండాయాంటీ థెఫ్ట్, అలారం సెక్యూరిటీతో పాటు రివర్స్ గేర్ మొదలగు ప్రత్యేకతలతో రూపొందించామని తెలిపారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లెకిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్ తదితరులు అభినందించారు.

## నూతన కమిటీ ఎన్నిక

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**





సిఐటియు నూతన నగర కమిటీ సభ్యులు

అనంతపురం నగర మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం. నూతన నగర కమిటీ ఎన్నిక నగర కార్యదర్శి కామ్రేడ్ లక్ష్మినారాయణ అధ్యక్షతను పాట ఊరు తాడిపత్రి బస్టాంట్ వాటర్ ట్యాంక్‌ప్రాంగణంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, నగర న్యూ, ఓల్డ్ టౌన్ కార్యదర్శులు వెంకట నారాయణ, ముర్తుజా, అధ్యక్షులు గురు రాజా, మున్సిపల్ లక్ష్మినర సమ్మ, మంత్రి వరలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. కార్మికుల అందరి సమక్షంలో సర్కిల్ వారిగా కమిటీ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. నగర ఆఫీస్ బేరర్స్‌గా 19 మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా బండారు ఎరిస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎటిఎం నాగరాజు, కోశాధికారి సాకే తిరుమలేష్‌ను మొత్తం కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్మికులు అందరూ పాల్గొనడం జరిగింది.

## ఉరుముల కళాకారులకు పెన్షన్ మంజూరుచేయాలి



సమావేశంలో మాట్లడుతున్న జడ్పిటీసీ నీలం భాస్కర్

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 22 ప్రభాతవార్త**

అనంతపురంలోని జిల్లా పరిషత్ లో శనివారం జరిగిన గ్రామీణ అభివృద్ధి శాఖ స్థాయి సంఘం కమిటీ సమావేశంలో బుక్కరాయసముద్రం జడ్పిటీసి నీలం భాస్కర్ మాట్లడుతు రాష్ట్రంలోని 26 జిల్లాలలో కల్లా అనంతపురం,సత్యసాయి జిల్లాలో మాత్రమే ఉరుముల కళాకారులు ఉన్నారు.వీరు ఎన్నో సంవత్సరాలుగా కళాకారుల పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నా తరుణంలో త్వరగాతిన ఉరుముల కళాకారులలో అర్హులైన వారందరికి పెన్షన్ మంజూరుచేయాలన్నారు.వారితోపాటు డప్పు కళాకారులకు ఉన్న టెక్నికల్ సమస్యను తొలగించి డప్పు కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని జిల్లాపరిషత్ చేర్మన్ బోయ గిరిజమ్మ ను కోరడమైనది.ఈ మధ్య కురిసిన బారీవర్షలకు రైతన్నలు ఏర్పాటుచేసుకున్న వంకలు చెక్‌డ్యాములు పూర్తిగా దెబ్బతిన్నాయి వాటిస్థానంలో కొత్తవి నిర్మించి నీటిని వృదాకాకుండ తగుచర్యలుతీసుకోవాలని తెలియజేశారు.

## ఉప్పరపల్లి రోడ్డు మరమ్మత్తు

**అనంతపురం రూరల్,అక్టోబర్22 ప్రభాతవార్త:**



రోడ్డు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయితీ పరిధిలోని రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద గుంతలు పడ్డాయి.గ్రామ నుంచి టౌన్‌కు టౌన్ నుంచి గ్రామానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారి ఇబ్బందులు పడుతుండడంతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు స్పందించి మట్టీని తోలించి గుంతలు పడిన రోడ్డు మరమ్మతులు చేయించారు.

## అక్రమాలను ప్రశ్నిస్తే విద్యార్థులకు సీట్లు ఇవ్వరా?

**- విద్యార్థుల పట్ల ఎస్ఎస్‌బిఎన్ కళాశాల యాజమాన్యం మొండి వైఖరి వీడాలి**



మోకాళ్లపై నిరసన తెలియజేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో చేరడానికి సిటు అలాట్‌మెంట్ చేసిన అశోక్, సందీప్‌రెడ్డిలకుయాజమాన్యం సీట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వారికి వెంటనే సీట్లు కేటాయించాలని, విద్యార్థుల పట్ల ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోనినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహం ఎదుట మోకాళ్లపై కూర్చిని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఇ.కుళ్లాయిస్వామి, జి.చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ జిల్లా కార్దయర్శి సురేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమామహేష్, వంశీ, ఆనంద్, వంశీ, కార్తిక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రిషి, బాధిత విద్యార్థులు అశోక్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి : డిఇఓ

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ విధానమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం జిల్లాలో అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలలో పనిచేసే అర్హత గల ఉపాధ్యాయులు తమ పేరును ఓటరు జాబితాలో తప్పని సరిగా నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలోని ఉపాధ్యాయులు గత 6 సంవత్సరాలలో 3 సంవత్సరాలు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో నపిచేసి ఉండవలెను. ఈ అర్హతలు కలిగిన వారు సంబంధిత పాఠశాల యాజమాన్యం నుంచి సర్వీసు సర్టిఫికెట్ పొంది అందుకు సంబంధించిన అటెండెన్స్, అక్విటెన్స్ రిజిస్ట్రర్, పిఎఫ్ నెంబర్ తదితర వివరాలతో వెరిఫికేషణ్ చేయించుకుని, జిల్లా విద్యాశాఖ అధికారి వారిచే కౌంటర్ సంతకం పొంది ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు సూచించిన ఎమ్మెల్యే అనంత**



ఎమ్మెల్యేకి బొకేను అందిస్తున్న సోషియల్ మీడియా కోఆర్డినేటర్లు

**అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సోషల్ మీడియా సభ్యులకు సూచించారు. ఇటీవల నూతనంగా అర్బన్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులైన గోళ్ల శ్రావణ రెడ్డి కోకన్వీనర్‌గా నియమితులైన సాయి ప్రవళ్లిక, రాజు, జీలాన్, ప్రసాద్‌లు శనివారం అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. తమ నియామకానికి కృషి చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వంపై ప్రతిపక్షాల కుట్రలను కూడా సోషియల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.

## ఎంఎల్‌సి అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డిని ఆదరిద్దాం



మాట్లాడుతున్న వెన్నపూస రామ్‌రెడ్డి

**నార్పల, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ వైఎస్ఆర్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని ఆదరిద్దామని వైకాపా నాయకులు వెన్న పూస రామ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో భోజన విరామ సమయంలో సమావేశమై రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె భాస్కర్‌రెడ్డి, పామిడి పరమేశ్వర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, సత్తార్‌బాష, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరీలో రెడ్‌ఫెస్ట్

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



రెడ్‌ఫెస్ట్‌లో వివిధ వేషధారణల్లో చిన్నారులు

స్థానిక సంగమేష్ నగర్‌లోని మాంటిసోరి పాఠశాలలో నర్సరీ, కెజి చిన్నా రులకు రెడ్ ఫెస్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించు కుని పాఠశాల ప్రాంగణాన్ని, తరగతి గదులను ఎరుపు రంగు బూరలు, పువ్వు లు, బొమ్మలు తదితర వస్తువులతో సుందరంగా అలంకరించారు. ప్రకృతిలో సహజంగా ఎరుపు రంగులో లభించే వివిధ రకాల పూలు, పండ్లు, కూరగాయలు మొదలగు వాటిని చిన్నారులకు పరిచయం చేయడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్య మని పాఠశాల కార్యదర్శి కె.మాధవి తెలియజేశారు. ఈ కార్య క్రమంలో చిన్నా రులు ఎరువు రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల కర స్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.పద్మావతి, విద్యార్థులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## వైదేహి హస్పిటల్ సహకారం నిరుపేదల పాలిట వరం

**కదిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**




సమావేశంలో మాట్లాడుతున్న గుడిసే దేవానంద్

దళిత చైతన్య సమితి ఆధ్వర్యంలో వైదేహి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో ఎస్టీ హస్టల్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర బిజేపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసే దేవానంద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు వైదేహి అసుపత్రి వైద్యులు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవ, స్టేట్ కో కన్వీనర్ కపిలేశ్వరయ్య, ఇంచార్జ్ బ్రహ్మం, సిఐ తమ్మిశెట్టి మధులు పాల్గొని ఉచిత వైద్యశిబిరం గురించి మాట్లాడారు.

## అన్నదాన పథకానికి ఓడిసి వాసుల విరాళం



ఆలయ చైర్మెన్‌కు విరాళం అందచేస్తున్న నరేంద్రనాథ్‌రెడ్డి

**కదిరి టౌన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఖాద్రీ లక్ష్మినరసింహాస్వామి నిత్యఅన్నదాన పథకానికి ఓడీచెరువు మండలం కొండకమర్ల పంచాయితీ పరిధిలోని శేషయ్యగారిపల్లికి చెందిన నరేంద్రనాథ్‌రెడ్డి, సుజాత కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి శనివారం రూ 100116 విరాళంగా ఇచ్చారు. ఈవిరాళాన్ని ఆలయ కమిటీ చైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణతో పాటు పాలక మండలి సమావేశంలో సమర్పించారు. అనంతరం వారిని అభినందిస్తూ స్వామివారి, అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి చిత్రపటం, శేషవ స్త్రం, తీర్థప్రసాదాలను అందచేశారు.

## 25న ఆలయాల మూసివేత

**నార్పల, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని గూగూరు గ్రామంలో వెలసిన శ్రీగూగూడు కుళ్లాయిస్వామి, శ్రీఆంజనేయస్వామి దేవాలయాలను ఈ నెల 25వతేదీన మూసివేస్తున్నట్లు శ్రీగూగూడు కుళ్లాయిస్వామి దేవస్థానం చైర్మన్ పి.శంకర్‌రెడ్డి, ధర్మకర్త మండలి సభ్యులు వి.రాజశేఖర్, ఆలయ కార్యనిర్వహణాధికారి శోభ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25వతేదీ సూర్యగ్రహణం కారణంగా దేవాలయాలను ఉదయం 6 నుండి 26వతేదీ ఉదయం వరకు మూసివేయడం జరుగుతుందన్నారు. 26వతేదీ బుధవారం ఉదయం ఆలయం శుద్ధి సంప్రోక్షణ అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తామన్నారు. కావునా భక్తులు గమనించాలని వారు కోరారు.

# పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలి

**-20వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం.లక్ష్మిప్రసాద్**



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

నగరంలోని 20వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని మౌలిక సదుపాయాలు కల్పనకు కృసి చేయాలని 20వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు శనివారం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. స్థానికులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పలు కాలనీల్లో రోడ్ల మీద గుంతలు ఏర్పడి వరద నీరు డ్రైనేజీ మురుగు నీరు చేరి విష జ్వరాలు ప్రబలి ప్రజల అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు కాలనీలను పర్యటించి పారిశుద్ధ్య సమస్యను మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి నగర పాలక సంస్థ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మి నరసింహా, టీడీపీ నగర కార్యదర్శి చెరుకు తోట పవన్‌కుమార్, క్లస్టర్ మహేష్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



పప్పుశెనగ విత్తానాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ ముందుకు పోవడం జరుగుతుందని కట్టకిందపల్లి సర్పంచ్ భోనగిరి శోభవరప్రసాద్ రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అనంత రూరల్ మండల పరిధీలోని కట్టకిందపల్లి పంచాయితీలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు సర్పంచ్ భోనగిరి శోభవరప్రసాద్‌రెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి,వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్ సబ్సిడీ పప్పుశెనగ విత్తానాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం సిఎం వైఎస్.జగన్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలు కృతనిశ్చయంతో పని చేస్తూరైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. గతంలో రైతులు సబ్సిడీ పప్పుశెనగ విత్తానాలు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారని కానీ నేడు అలా కాకుండా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఏ గ్రామంలోని రైతులు ఆ గ్రామంలోనే సబ్సిడీ పప్పుశెనగ విత్తానాలను తీసుకోవడం జరుగుతుందన్నారు.కావున ఈ అవకాశంను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం 100 మంది రైతులకు పప్పుశెనగ విత్తాన బస్తాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సర్దార్ వలి,ఏపిఓ ప్రసాద్,నరేంద్రరెడ్డి,వైకాపా నాయకులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది,వాలంటర్లీ, రైతులు పాల్గొన్నారు.

## పట్టభద్రులకుఓటరు నమోదు

**- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు**




పట్టభద్రులకు ఓటరు నమోదు రశీదు అందిస్తున్న దండు శ్రీనివాసులు

**శింగనమల, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

పట్టభద్రులకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామంలో శనివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వెస్ట్ నర్సాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరు నమోదు కొరకు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, శ్రీనివాస్‌గౌడ్, జింకల వెంకటరమణ, ప్రసాద్, ఎం.ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ ప్రతినిధి బండి పరుశురామ్, జంగంశెట్టి నవీన్, బెస్త నారాయణస్వామి, దైవయత్నం, మహ్మద్‌గౌస్, ప్రసాద్‌నాయక్, నరసింహానాయక్, జనగాని శివ, నారాయణస్వామి, సలీమ్, రమేష్, నరసింహా, శివకుమార్, టైలర్ శీనా, పుల్లప్ప, లక్ష్మన్న, బండి ఆంజినేయులు, మురళీ, ఓబులేసు పాల్గొన్నారు.

## విత్తన నాణ్యత కచ్చితంగా పాటించాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్**

**శింగనమల, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

విత్తన నాణ్యత కచ్చితంగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. ఆయన శనివారం మండల పరిధిలోని లోలూరు గ్రామంలోగల శ్రీసాయి సీడ్స్ ఎంటర్‌ప్రైజస్‌ని ఏఓ చిన్నమ్మతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. శుద్ధి చేసిన విత్తనాలు, శుద్ధిచేయని విత్తనాల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసు కున్నారు. విత్తన పరిక్ష కొరకు శాంపిల్స్‌ని ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రకాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన పేర్కొ న్నారు. తరిమెల గ్రామంలో పత్తిపంట పంట కోత ప్రయో గాలపై ఎన్ఎస్ డిపార్ట్‌మెంట్ వారు రీ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఓ హరినగేష్, ఏఈఓ అక్కమ్మ, ఎంపిఇఓ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

## మాతృశాఖకు సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

వార్త ప్రభావం

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో మూడేళ్ల ఫారిన్ సర్వీస్ పూర్తి చేసుకున్న పలువురు సెక్టోరియల్స్, పలువురు అసిస్టెంట్ సెక్టోరియల్స్ అక్కడే కొనసాగేందుకు ప్రయత్నాలు సాగిస్తుండటంపై గత నెల 27న కొనసాగిస్తారా?...లేక కొనసాగిస్తారా?...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి సమగ్రశిక్ష డీపీసీ-డీఈవో కె.శామ్యూల్, ఏపీసీ కె.శామ్యూల్ స్పందించి మూడేళ్ల ఫారిన్ సర్వీస్ పూర్తి చేసుకున్న సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌ను మాతృశాఖకు పంపించ డానికి ఫైల్‌ను పంపించడంతో జిల్లా కలెక్టర్ అప్రూవల్ చేశారు. అందులో ప్లానింగ్ కోఆర్డినేటర్ మదన్‌మోహన్, ఐఈడీ జిల్లా కోఆర్డినేటర్ దివాకర్‌రెడ్డి, అసిస్టెంట్ అలెస్కో రామచంద్ర, అసిస్టెంట్ ఏఎంవో నాగరాజు, అసిస్టెంట్ జీసీడీవో కవిత, అసిస్టెంట్ సిఎంవో రాము, అసిస్టెంట్ అలెస్కో బాబు నాయక్ వున్నారు. వీరిని మంగళవారం రిలీవ్ చేసి వారి పోస్టులతో పాటు ఇతర ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇస్తున్నట్లు డీపీసీ-డీఈవో, ఏపిసి తెలిపారు. ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియను ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గకుండా నియమ, నిబంధనల ప్రకారంగానే పూర్తి చేస్తామని తెలిపారు.

# పంట నష్టపోయిన వేరుశనగ రైతులను ఆదుకోవాలి

**- రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ వరప్రసాద్‌రెడ్డి.**

**అనంతపురం రూరల్, అక్టోబర్22 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న బోనగిరి వరప్రసాద్‌రెడ్డి

ఇటీవల కురుసిన వర్షాలకు అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో వేరుశనగ పంట నష్టపోయిన రైతు లను ప్రభుత్వం ఆదు కోవాలని రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ బోనగిరి వర ప్రసాద్ రెడ్డి వ్యవసాయశాఖ అధికారులను కోరారు. శనివారం అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామంలో రైతులకు పప్పుశెనగ విత్తానాలు పంపిణీ కార్యక్రమం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి,రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ బోనగిరి వరప్రసాద్‌రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా బోనగిరి వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు వేచిన వేరుశెనగ పంట వర్షాల వలన నష్టపోవడం జరిగిందని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి వేరుశనగ పంటను సాగు చేయడం జరిగిందని కాని పంట చేతికందే సమయంలో పంట దెబ్బ తినడంతో రైతులందరు తీవ్రంగా నష్టపోయి కనీసం పశువుల మేతకు కూడా పనికి రాకూండా పోయిందని కావున వేరుశనగ పంట నష్టపొయిన రైతులను అన్ని విధాన ఆదుకుని ప్రభుత్వం నుంచి వచ్చే సహయ సహకారాలు అందించడం కోసం జిల్లా, మండల వ్యవసాయశాఖ అధికారులు కృషి చేయాలన్నారు.

## రైతులకు సబ్సీడీ పప్పుశెనగ పంపిణీ



పప్పుశెనగను పంపిణీ చేస్తున్న యంపిపి,అధికారులు

**ఆత్మకూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పి.యాలేరులో రైతు భరోసా కేంద్రంలో శనివారం రైతులకు సబ్సిడీ విత్తన పప్పుశెనగ పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి పి.వెంకటేశ్వర ప్రసాద్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగుచేసే పప్పుశెనగ విత్తనంను మండలానికి 170 క్వింటాలు కేటాయించారని తెలిపారు. పప్పుశెనగ కావాల్సిన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రం నందు సంప్రందిచవలసిందిగా కోరారు.ఒక్క క్వింటా పూర్తి ధర 6456, 25 శాతం సబ్సిడీ పోను (రూ,1614) రైతు వాటా కింద రూ,4842లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యంపిపి హేమలత,వైఎస్ యంపిపి నీలిమ,ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి,ఏఈఓ సుజిత, వైఎస్ఆర్ పార్టీ నాయకులు చంద్రశేఖర్,అతికిరెడ్డి,ఆర్‌బికె సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## కులాల,మతాల,ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడమే వైకాపా లక్ష్యమా...?



ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గిరిజన నాయకుల సమావేశం

**ఆత్మకూరు ఆక్టోబర్ 22 ప్రభాతవార్త**

బీసీలపై ప్రేమ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగపరంగా వారికి రావలసిన రిజర్వేషన్ కల్సించాలి అంతేగాని కులాల,మతాల,ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని గిరిజన నాయకుడు గుజ్జల వెంకటేసు హెచ్చరించారు. బోయలను ఎస్టీలో చేర్చుటకుగాను ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమీషన్‌ను వ్యతిరేకిస్తు మండల పరిధిలోని వై.కొత్తపల్లిలో పలువురు గిరిజన నాయకులు ఏర్పాటుచేసిన సమావేశం పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని చూడడం నీచమైన చర్యని మండిపడ్డారు.రాష్ట్రంలో కుల రాజకీయాలు చేయడం జరుగుతుందని అంతేగాక వాల్మీకి సోదరులకు,ఎస్టీ సోదరుల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం తెరమీదకు తీసుకొచ్చిందని మండిపడ్డారు.బూటక కమీషన్ వేసి బోయలను మభ్యపెట్టుతుందన్నారు.దీనిని వాల్మీకి సోదరులు ఎవ్వరు నమ్మడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్‌ఉపాధ్యక్షులు గంపన్న, కార్యదర్శి ఆదిశేషు,జనరల్ సెక్రెటరీ అనిల్,జిల్లా అధ్యక్షులు రమేష్‌నాయక్, గంగన్న, రఘు,విష్ణునాయక్,హనుమాన్‌నాయక్,గిరిపుత్రులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుండి ఆధార్ ప్రత్యేక డ్రైవ్

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 22 ప్రబాతవార్త**

ఈ నెల 25తేది నుండి 31 అక్టోబర్ వరకు బుక్కరాయసముద్రం మండలంలో ఆధార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తేజోత్స్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ వారు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి 25 అక్టోబర్ బుక్కరాయసముద్రం గ్రామ సచివాలయం-1,26 బుక్కరాయసముద్రం సచివాలయం-2,సచివాలయం -4 27వతేది,కొర్రపాడు-1 గ్రామసచివాలయం,28 వెంకటాపురం,29 శిద్దరాంపురం గ్రామ సచివాలయం 31వ తేది ఆయా సచివాలయంలో ఆదార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడును.ఇందులో 5 సంవత్సరాల నుంచి 15పూర్తియిన పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ చేయబడును.అదేవిదంగా 2010 నుండి 2016 మధ్యలో ఆధార్ తీసుకున్నవారు ఆధార్ అప్డేట్ చేయనివారు ఆధార్‌లో ఉన్న వధంగా సంబందిత ప్రూఫ్ తీసుకొని అప్డేట్ చేసుకొనవలెను.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలెనని ఆదేశించారు.

## పెట్రోల్ బంకుల్లో ఘరానా మోసం

**గార్లదిన్నె, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



పెట్రోల్ మోసాన్ని నిరూపిస్తున్న స్థానికులు

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో గల వైఎస్ఆర్ పెట్రోల్ బంక్‌లో [illegible] జరుగుతున్నట్లు స్థానికులు తెలియజేశారు. శనివారం రాత్రి పెట్రోల్ కోసం వెళ్లగా పెట్రోల్ బంక్ సిబ్బంది బాటిళ్లలోకి పెట్రోల్ వేయమని బుకాయించడం జరిగింది. అనుమానం వచ్చిన స్థానికులు మొత్తం ఖాళీ చేసి ఖాళీ పెట్రోల్ ట్యాంకుతో వారి పెట్రోల్ ట్యాప్‌ను ఆఫ్‌లో ఉంచి ఒక లీటర్ పెట్రోల్‌ను తమ వాహనంలోకి కొట్టించుకోగా లీటర్‌పెట్రోల్ బదులుగా ముక్క లీటర్ మాత్రమే రావడంతో స్థానికులు ఆశ్చర్య పోయారు. దీంతో బంకు సిబ్బందితో స్థానికులు అంతా గుమిగూడి గొడవకు దిగగా బంకు సిబ్బంది వారి యజమానికి ఫోన్ చేసి సంభాషిస్తుండగా బంక్ యజమాని కష్టమర్లతో దుర్గ మాట్లాడుతూ.. మీరెవరు నన్ను ప్రశ్నించడానికి అంటూ దబాయించడం జరిగిందని స్తానికులు తెలియజేశారు. ఏదైనప్పటికీ ఇప్పటికే అధిక పెట్రోల్ ధరలతో ప్రజలు అవస్థలు పడుతుండగా మళ్లీ ఇలాంటి మోసాలు తలెత్తి ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకుని సదరు పెట్రోల్ బంక్‌పై తగిన యాక్షన్ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇదే విధంగా ప్రతి బంక్‌లోనూ జరుగుతున్నట్లు తెలుస్తోందని ఈ సందర్భంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సంక్షేమ రథసారధి జగన్‌కు అండగా నిలవండి

## - 2024లో జగన్ ప్రభంజంలో అన్ని పార్టీలు కొట్టుకుపోతాయి - పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

సోమందేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

2024లో జగన్ ప్రభంజనంలో అన్ని పార్టీలు గాలికి కొట్టు కుపోవడం కాయమని, మరల వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని మాగేచెరువు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహి ంచారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇస్తూ నాయకు లపై పూలు జల్లుతూ డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటి తలుపు తడుతూ మహిళలు, పెద్ద వారిని లబ్ధిదారు లను ఆప్యా యంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతున్న వైనంపై ఆరాతీ శారు. సంక్షేమ రథసారధి జగన్‌కు ప్రజలందరూ అండగా ఉండాలన్నారు. కుల మత బేదాలు, ప్రాంతీయ తత్వాలు, పార్టీలకు అతీత ంగా అన్ని వర్గాల కు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. రాజ్యా ంగ బద్దంగా చట్టస భలకు ఎన్నిక కాలేనీ పవన్ కళ్యాణ్ వైసిపి ప్రజా ప్రతినిధులను ఇష్టం వచ్చినట్లు దూషించడం, రాజకీయ పరిణితి లేని అవివేకమన్నారు. 2024లో చంద్రబాబు, పవన్ కలిసినా మరో 100 పార్టీలు కలిసినా జగన్ ముందు నిలవ లేవన్నా రు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కొల్లప్ప, ఎంపిటిసి నాగప్ప, మండల నాయకులు, అధికారులు ప్రజాలు పాల్గొన్నారు.



వృద్దురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

# మూడు రాజధానులు రాజకీయ లబ్ధి కోసమే

## - హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణం - సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె పార్థసారధి

సోమందేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ప్రాంతాల మధ్య చిచ్చులు పెట్టి లబ్ధి పొందాలని వైకాపా ప్రభుత్వం కు యుక్తులు పన్నుతూ మూడు రాజధానుల అంశం కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీసుకొచ్చిందని సత్యసాయిజిల్లా టీడీప అధ్యక్షులు పెనుకొండ ఇన్‌చార్జ్ బికె.పార్థసారధి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్‌లో మండల టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగింపుపై రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బికె. మాట్లాడుతూ.. దేశంలో అత్యంత పనికి రాని సీఎం వైఎస్ జగన్ అన్నా రు. గద్దెనెక్కిన ఆరు నెలల్లో మంచి పేరు తెచ్చుకుంటానని, పనికిమాలిన సీఎంగా రికార్డులకెక్కారన్నారు. ఏపిని అప్పులు ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. అమరావతిని నాశనం చేశారన్నారు. 2024 ఎన్నికల తర్వాత టీడీపీ ప్రభుత్వం వస్తుందని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరే పెడుతామన్నారు. జగన్ పాలనమీద 58 శాతం ప్రజలు భాగా లేదని పేర్కొంటున్నారన్నారు. మూడున్నరేళ్ల కాలంలో మాట తప్పడం మడమ తిప్పడం తప్పా చేసింది శూ న్యం అన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లా డుతూ.. పలు సందర్భాలలో న్యాయస్థానాలు చివాట్లు పెడు తున్నా ప్రజలు అసహించుకు ంటున్నా, ప్రభుత్వ భవనా లకు రంగులు వేయడం, సర్కారు సంస్థలకు పేర్లు మా ర్చడం తప్పా అభివృద్ధి శూ న్యం అన్నారు. మీరు చెప్పుకుం టున్న 17 మెడికల్ కళాశాలలు పూర్తి చేసి దానికి మీ తండ్రిలేదా మీ తాత రాజారెడ్డి పేరు పెట్టుకోండని ఎద్దేవా చేశారు. అనంతరం రిలే దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీరుగంటి చంద్ర శేఖర్, భాను కీర్తి, సిద్దలి ంగప్ప, సంజీవరెడ్డి, డివి ఆంజినేయులు, కిష్టప్పల తోపాటు పలు పురుమాజీ సర్పం చులు ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.



టిడిపి రిలే నిరాహార దీక్షలో బికె.పార్థసారధి మాట్లాడుతున్న దృశ్యం

# భారీ వర్షాలకు కుళ్లిపోయిన మిరప పంట తొలగింపు..!

## - రాయంపల్లిలో 13.5 ఎకరాల్లో పంటను ట్రాక్టర్‌తో దున్నేసిన రైతులు - ఎకరాకు 65వేల పెట్టుబడితోపాటు కౌలు 25వేలు నష్టపోయామని ఆవేదన - నేడు, రేపు వందల ఎకరాల్లో పంటను దున్నేయడానికి సిద్ధమవుతున్న రైతులు



రాయంపల్లివద్ద ట్రాక్టర్‌తో మిరప పైరును దున్నేస్తున్న దృశ్యం





చెట్లు కుళ్లిపోయాయని చూపుతున్న కౌలు రైతులు రేగటి గోవిందు, గోవిందు



రైతులతో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు కుళ్లిపోయిన మిరప పైరును రైతులు తొలగించారు. చెట్లు కోలుకోవని నిర్ధారించుకున్న మండల పరిధిలోని రాయంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు 13.5 (ఉండబండ పొలం) ఎకరాల్లో సాగు చేసిన పంటను శుక్రవారం ట్రాక్టర్‌తో దున్నేశారు. ఈ సంద ర్భంగా కౌలు రైతు రేగటి గోవిందు మాట్లాడుతూ తాను 6 ఎకరాలు కౌలుకు తీసుకొని పంట పెట్టానని పంట ఎదుగుదల బాగానే ఉన్న సమయంలో భారీ వర్షాలు కురవడంతో వేరుకుళ్లు మొదలై చెట్లు మొత్తం వాలిపోయాయని దీంతో దాదాపు 3 నెలల వయసుగల చెట్లను దున్నే యాల్సి వచ్చింద న్నారు. కౌలు 25వేల రూపాయలు కలుపుకొని ఎకరాకు 80వేల రూపాయ లు ఖర్చు పెట్టానని 4.8 లక్షల రూపాయలు పెట్టుబడిని నష్టపోవాల్సి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. పంట తొలగించిన అదే గ్రామానికి చెందిన రేగటి భీమన్న అనే రైతు మాట్లాడుతూ సొంత భూమి 4.5 ఎకరాల్లో పంట పెట్టగా ఎకరాకు 65వేల రూపాయలు ఖర్చు అయిందని వర్షాలకు పంట మొత్తం దెబ్బతినడంతో తొలగించుకోవాల్సి వచ్చిందన్నారు. అదే గ్రామానికి చెందిన మరో కౌలు రైతు గోవిందు మాట్లాడుతూ 3 ఎకరాలు కౌలుకు తీసుకొని పంటసాగు చేస్తే నేడు అప్పులు మాత్రమే మిగిలాయని వాపోయారు. ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఏడాది దాదాపు 31వేల ఎకరాల్లో మిరప సాగుకాగా భారీ వర్షాలకు మెజార్టీ పంట దెబ్బతిన్న విషయం తెలిసిందే. దీంతో రైతులు పంటను దున్నేస్తుండగా నేడు, రేపు, మరో వారం రోజులల్లో వందల ఎకరాల్లో పంటను తొలగించడానికి రైతులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం పంటనష్ట అంచనా వేయించి పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**పంట తొలగించిన రైతులను పరామర్శించిన కౌలు రైతు సంఘం :** కాగా రాయంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు మిరప పంటను ట్రాక్టర్లతో దున్నేసి తొలగించుకోగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి బాధిత రైతులు రేగటి గోవిందు, రేగటి భీమన్న, గోవిందులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు న్యాయమైన నష్ట పరిహారాన్ని తక్షణం అందించి ఆదుకోవాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకున్నా ఈ-క్రాప్ బుకింగ్ చేసి పరిహారం అందించాలన్నారు. రైతులు సాగు చేసుకోవడానికి ప్రత్యామ్నాయ విత్తనాలను ఉచితంగా అందించాలని డిమాండ్ ఆయన చేశారు.

# .రైతు కోరిన విత్తనం అందించగలగాలి

## - వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

ఆర్బికెలు రైతు కోరిన విత్తనం, ఎరువులు, పురుగుల మందులు అందించే విధంగా పనిచేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజశేఖర్‌రెడ్డిలు జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సలహా మండలి చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక అయిన ఆర్బికె వ్యవస్థను ప్రజల్లోకి పూర్తి స్థాయిలో తీసుకెళ్లాలన్నారు. ఇప్పటికీ ఆర్బికె అంటే సబ్సిడి విత్తనాలు మాత్రమే దొరుకుతాయి అనే భావన రైతుల్లో కనిపిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలు గురించి రైతులకు సమాచారం అందించాల న్నారు. రైతులు తమకు ఏ అవసరం వచ్చినా ముందుగా ఆర్‌బికె గడప తొక్కితే సరిపోతుంది కదా అనే భరోసా కల్పించలన్నారు.

**ముద్దచర్మం వ్యాధి నివారణకు చర్యలు తీసుకోండి :** జిల్లాలోని పశువుల్లో ముద్ద చర్మం వ్యాధి ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. విస్తృతంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టాలన్నారు. కర్ణాటక, కర్నూలు జిల్లాల నుంచి పశు రవాణా నివారించాలన్నారు.

**ఎడిసిసి బ్యాంకు సేవలు వినియోగించుకోండి :** .రైతుల బ్యాంకు ఎడిసిసి సేవలను రైతులు వినియోగించుకోవాలని చైర్ పర్సన్ లిఖిత విజ ప్తి చేశారు. ప్రైవేట్ బ్యాంకుల కంటే తక్కు వ వడ్డీకి రుణాలు ఇస్తున్న ప్పటికీ అవగాహన లేమి కారణంగా సహకార బ్యాంకు సేవ లను రైతులు పొందడం లేద న్నారు. మొత్తం బ్యాంకింగ్ సేవలపై రైతులు అవగాహన పెంచుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయ ఎక్ మాట్లాడుతూ.. కౌలు రైతులకు సైతం రుణాలు ఇవ్వాలనే డిమాండ్‌ను బ్యాంకర్ల ముందుంచారు. లోన్ల రికవరీలో వ్యవసాయ శాఖ సహకరి స్తుందన్నారు. ఈ కార్యక్ర మంలోఎడిసిసి బ్యాంకు చైర్ పర్సన్ లిఖిత, వ్యవసాయ శాఖ జెడిచంద్రనాయక్, ఎల్డీఎం నాగరాజురెడ్డి, ఏపిఆర్‌ఓ ఓం ప్రకాష్‌రెడ్డి, ఇతర వ్యవ సాయ అనుబంధ శాఖల అధికారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధి చేపట్టండి

## - స్టాండింగ్ క మిటీ సమావేశంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ,అక్టోబర్ 21 ప్రభాతవారత

జిల్లాలో వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధికారులను ఆదేశించారు. జడ్పి సమావేశ మందిరంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ఆర్థిక, ప్రణాళిక పనుల స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడం వల్ల అంతర్గత రవాణా సౌకర్యం మండలాలు, గ్రామల మధ్య నిలిచి పోయిందని పలువురు సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపౌ స్పందించిన జడ్పి చైర్మన్ జిల్లాలో ఏఏ రహదారులు దెబ్బతిన్నాయో జాబితాను రూపొందించి వేగవంతంగా వాటిని అభివృద్ధి చేయాలని సూచించారు. పూర్తిగా గ్రామాల మధ్య రవాణా నిలిచిపోయిన మార్గాలలో ప్రత్యామ్నాయమార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సభ్యులు తీసుకొచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లా కేంద్రానికి పలు మండలాల నుంచి రవాణా సౌక ర్యం లేకపోవడంతో ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి పోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా అన్ని మండల కేంద్రాల నుంచి నూతన జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి తోపాటు పలువురు జడ్పిటిసిలు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

# కుటుంబ డాక్టర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

హిందూపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కుటుంబ డాక్టర్ విధానాన్ని ప్రతి ఒక ్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. హిందూపురం రూరల్ చౌళూరు పిహెచ్‌సి పరిధిలోని గొల్లాపురం హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో నిర్వహించిన కుటుంబ డాక్టర్ విధానం ట్రైల్‌రన్‌ను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ డాక్టర్ విధానం ట్రైల్‌రన్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ట్రైల్‌రన్ జనవరి వరకు కొనసాగుతుందని కుటుంబ డాక్టర్ విధానంలో ఏవైనా చిన్నచిన్న పొరపాట్లు వుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ట్రైల్‌రన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు వుంటారని అందులో ఒకరు క్షేత్రస్థాయిలో ఉండగా మరొకరు పిహెచ్‌సిలో వుంటారన్నారు. మెడికల్ ఆఫీసర్లు ప్రతి నెలలో 26 రోజులు క్షేత్రస్థాయి పర్యటన చేస్తారన్నారు. ప్రతి హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను నెలలో రెండు మార్లు డాక్టర్లు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ట్రైల్‌రన్‌లో బాగంగా ప్రతి వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్కుల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు డాక్టర్ అందుబాటులో వుండి సేవలు అందిస్తారన్నారు. మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు గ్రామాల్లో ఇంటి వద్దకు వెళ్లి సేవలు అందిం చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ తూముకుంట పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల్లో భద్రతాప్రమాణాలు, అత్యవసర సేవలు, కార్మికుల స్థితిగతులను పరిశీలించారు. పరిశ్రమల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సచించారు.



ట్రైల్‌రన్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్



పరిశ్రమలో పరిశీలిస్తున్న కలెక్టర్

# ఏక సభ్య కమిషన్ సభ్యుడిని కలిసిన ఎంపి

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

వాల్మీకి/బోయలను ఎస్‌టిలుగా గుర్తించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏక సభ్య కమిషన్‌గా ఇటీవలే నియమితులైన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్‌కుమార్‌ని విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి వాల్మీకి బో యల స్థితిగతుల గురించి పార్లమెంట్ సభ్యులు డా. తలారి రంగయ్య చర్చిం చారు.



శామ్యూల్ ఆనంద్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న ఎంపి

# పెండింగ్ డిఎలు అందించాలి

## - ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పండుగల వేళ ఉపాధ్యాయులకు పెండింగ్ డిఏలు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలనం, మీడియా కన్వీనర్ గరికపాటి సురేష్ ప్రకటనలో డిమాండ్ చేశారు. తాజాగా ఏపిజిఎల్ఐ స్లాబ్ రేట్ల పెంచి వేతనాల్లో కోతలు పెట్టడం సబబు కాదని, రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు నూతన పిఆర్‌సి అమలైన తర్వాత ఆర్థికంగా తీవ్ర నష్టం జరిగిందని, ఫిట్‌మెర్, డిఏల్లో కోతలు పెట్టడంతో వేతనాలు పెరగలేదన్నారు. దీనికితోడు పెండింగ్ డిఏలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కావున ప్రభుత్వం వేతనాల్లో కోతలు పెట్టకుండా పెండింగ్‌లో ఉన్న డిఏలు అందించి వారికి ఉపశమనం కలిగించాలని సూచించారు.

# టపాసుల విక్రయాల్లో జీరో వ్యాపారానికి సన్నాహాలు

## - బిల్లుల జారీకి మంగళం - వినియోగదారుల జేబులకు చిల్లులు - ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి - పట్టించుకోని అధికారులు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దీపావళి పండుగను పురస్కరించుకుని తాడిపత్రిలో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయదుకాణాల్లో జీరో వ్యాపారానికి సన్నాహాలు జరుగుతున్నాయని సమాచారం. నిబంధనల ప్రకారం దుకాణదారుడు కొనుగోలు దారునికి వస్తువులకు సంబంధించి రశీదు ఇవ్వాల్సి వుంటుంది. కానీ టపా సుల విక్రయదుకాణాల్లో వినియోగదారునికి ఎటువంటి రశీదు ఇవ్వడంలేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదేతంతు జరుగుతోంది. చిత్తు పేపర్లలో ధరలు వేసి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ప్రధానమైన ఆరోపణ. ప్రతి ఏటా లక్షలాది రూపాయల వ్యాపారం జరుగుతున్నప్పటికి ఎక్కడా నిర్దేశిత బిల్లులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఇదిలా వుంటే టపాసులు బాక్స్‌లపై ఎక్కువ మొత్తంలో ధర వుండగా భారీ స్థాయిలో డిస్కౌంట్ ఇస్తున్నట్లు హంగామా చేస్తూ వినియోగదారుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. ఇదంతా బహిరంగంగా జరుగుతున్నప్పటికి ఏ ఒక్కరూ ప్రశ్నించే పరిస్థితి కనిపించడంలేదు. వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు కూడా అడుగకపోవడంతో వ్యాపారులకు టపాసుల విక్రయాల్లో ఆదాయం మూడు పూలు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది.

**బిల్లుల జారీకి మంగళం :** టపాసులు కొనుగోలు చేసే వారికి నాణ్యమైన వస్తువులు విక్రయించడంతో పాటు సరుకు వివరాలతో కూడిన పూర్తి బిల్లులు ఇవ్వడంలో వ్యాపారులు నిబంధనలకు నీళ్ల వదులుతున్నారు. దుకాణానికి వచ్చిన వ్యక్తిని బట్టి వస్తువుల ధరలు నిర్ణయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పేద, మధ్యతరగతి కుటుంబాల వారు భారీగా నష్టపోతున్నట్లు స్పష్టమవుతోంది. ఇక కూలి పనుల మీద ఆధారపడి జీవించే పేదల పరిస్థితి మరీ దారుణంగా వుంటోంది. పండుగ రోజు పిల్లల వత్తిడి తట్టుకునేందుకు ముందుగానే టపాసుల కోసం కూలి డబ్బులు దాచి పెట్టుకోవాల్సిన పరిస్థితి. వేల రూపాయలు ఖర్చు పెట్టి కొనుగోలు చేసినా తక్కువ స్థాయిలో టపాసులు రావడంతో గత ఏడాది ప్రజలు సతమత మయ్యారు. వాస్తవంగా టపాసుల ధర ఎంత, వాటిపై అంత మొత్తంలో ఎందుకు డిస్కౌంట్ ఇస్తున్నారనేది ఎవరికి అంతుచిక్కని విషయంగా మారింది. చాపకింద నీరులా నాణ్యమైన ఉత్పత్తులు కాకుండా నాశిరకం సరుకు అమ్ముతుండడం వల్లనే బిల్లులు ఇవ్వడంలేదని సమాచారం.

**ప్రభుత్వ ఆదాయానికి గండి :** టపాసుల విక్రయాల్లో బిల్లులు జారీ చేస్తే ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే పరిస్థితులు వున్నాయి. కానీ ఎక్కడా కూడా బిల్లులు ఇవ్వ కుండానే టపాసుల విక్ర యాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిఎస్‌టి రూపంలో ప్రభుత్వానికి అందే ఆదాయం దక్కకుండా పోతోంది. జిఎస్‌టి అమలు పరచాల్సిన అధికార యంత్రాంగం సైతం పట్టించుకోవడంలేదు. ఎవరైనా ప్రశ్నిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించడం తప్పా వాణిజ్య పన్నులశాఖ కిందిస్థాయి అధికారులు, సిబ్బంది శాఖాపరమైన చర్యలు చేపట్టడంలేదని సమాచారం. కొన్ని రోజుల్లో దీపావళి పండుగ సందడి మొదలు కానుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే స్టాళ్ల ఏర్పాటు కోసం సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదైనా టపాసులు ప్రజలకు సరసమైన ధరకు అందేలా చూడడంతో పాటు దుకాణదారులు కొనుగోలుదారులకు పక్కాగా బిల్లులు ఇచ్చేలా చర్యలు చేపట్టి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా వుంది.



టపాసులు

# కేజీబీవీ ఉద్యోగులపై తూతూ మంత్రంగా చర్యలు

## పూర్తి వివరాలు వెల్లడించని సగమగ్రశిక్ష ఏపిసి - టూరు వెళ్ళిన 12 మందిలో ఒకరిపై చర్యలు నిల్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

డ్యూటీ ఎగొట్టి టూరు వెళ్ళిన రామగిరి కేజీబీవీ ఉద్యోగులపై జిల్లా సమగ్రశిక్ష అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారు. ఎస్‌వోకు ఐదు రోజులు, ఇతర ఉద్యోగులకు మూడు రోజులు వేతనం కట్ చేసి చేతులు దులుపేసుకున్నారు. అందులో కూడా ఒక ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. చర్యలు తీసుకున్న ఉద్యోగుల వివరాలు వెల్లడించేందుకు ఏపిసి ముందుకు రాకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈనెల 7వ తేదీ రామగిరి కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు అంతా విధులకు హాజరై ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పేరూరు డ్యాంకు టూరు వెళ్ళడం జరిగింది. డ్యాంలో సందడి చేస్తూ ఉద్యోగులు వారి వారి సెల్ ఫోన్లలో తీసుకున్న ఫోటోలు టైంతో సహా సోషల్ మీడియాలో ద్వారా జిల్లా సమగ్రశిక్ష అధికారుల దృష్టికి వచ్చాయి. వెంటనే ఏపిసి కె.తిలక్ విద్యాసాగర్, జీసీడీవో రెబెకా స్పందించి ఈనెల 15వ తేదీ రామగిరి కేజీబీవీకి వెళ్ళి ఉద్యోగులను విచారణ చేశారు. ఉద్యోగులు కూడా తాము డ్యూటీ ఎగొట్టి పేరూరు డ్యాంకు టూరు వెళ్ళడం తప్పేనని, మొదటి తప్పుగా మమ్మల్ని క్షమించాలని అధికారులను కోరారు. జీసీడీవో ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఏపిసి అప్పుడు చెప్పడం జరిగింది. అయితే ఆ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వారం రోజులు ఆలస్యం చేయడం జరిగింది. ఆ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని విలేఖర్లు ఏపిసిని అడుగుతుంటే అదిగో ఇదిగో అంటూ కొన్ని రోజులు దాట వేశారు. ఆఖరికి శుక్రవారం ఆ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు ఏపిసి విలేఖర్లకు వెల్లడించారు. అయితే ఏపిసి వెల్లడించిన వివరాల్లో స్పష్టత లేవని, పూర్తి వివరాలు వెల్లడించాలని పలు మార్లు విలేఖర్లు ఏపిసిని అడగగా...కొంత సేపటి తర్వాత స్పందించి ఎస్‌వో యం. సౌమ్యలతకు ఐదు రోజులు, హిందీ సిఆర్‌టి రమాదేవి, ఇంగ్లీష్ సిఆర్‌టి టి.ఎం.లలిత, ఫిజిక్స్ సిఆర్‌టి సంతోష లక్ష్మి, పిఇటి ఆర్.స్వాతి, సోసియల్ సిఆర్‌టి నారాయణమ్మలకు మూడు రోజుల జీతం కట్ చేసినట్లు తెలిపారు. అయితే టూరు వెళ్ళింది 12 మంది ఉద్యోగులు అయితే మిగిత వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని విలేఖర్లు ఏపిసిని అడగగా...నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎన్‌ఎన్‌ఎం సునీత, ఒకేషనల్ టీచర్ వై.సరస్వతి, అటెండర్ సుకన్య, కుక్ జి.ఇరోవమ్మ, స్వీపర్ ముత్యాలమ్మలకు కూడా మూడు రోజుల జీతం కట్ చేసినట్లు సాయంత్రం వారి వివరాలు వెళ్ళడించారు. అయినా అందులో కంప్యూటర్ ఆపరేటర్ పేరు లేదు. డ్యాంలో ఫోటోలు తీసింది ఆమె. మిగిలిన వారిపై చర్యలు తీసుకొని కంప్యూటర్ ఆపరేటర్‌పై చర్యలు తీసుకోకపోవడం ఏపిసి అంతర్యమేమిటో అర్థం కావడంలేదు. కనీసం ఆ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు ఆర్డర్ కాఫీ ఇవ్వాలని విలేఖర్లు అడిగితే ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. కనీసం ఇప్పటికైనా ఏపిసి స్పందించి ఆ కంప్యూటర్ ఆపరేటర్‌పై చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది తెలియాల్సి వుంది.




# అమరుల త్యాగాలు,ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదాం

**( మొదటి పేజీ తరువాయి)** 264 మందికి, మన రాష్ట్రంలో ప్రాణాల ర్పించిన 08 మందికి న్యాయ శాఖ తరువున ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. సమాజంలో పోలీసులు కీలకం. సాధారణ పరిపాలనలో భాగంగా ప్రజలకు భద్రత, రక్షణ కల్పించడం కోసం పోలీసు వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించడమే పరమావధి. ప్రతి పోలీసు విష్ణుమూర్తితో సమానంమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ గిరిజ మ్మ, అదనపు ఎస్పీలు జె.రామ్మోహనరావు, ఇ.నాగేంద్రుడు, హనుమంతు (ఏఆర్) డిఎస్పీలు శ్రీనివాసులు, యు.నరసింగప్ప, మహబూబ్ బాషా, ప్రసాద్‌రెడ్డి, చైతన్య, ప్రసాదరెడ్డి, ప్రసాదరావు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాల నాధికారి శంకర్, పలు విభాగాల సూపరింటెండెంట్లు, ఇన్‌స్పెక్టర్లు, మురళీధర్‌రెడ్డి, విజయభాస్కర్‌గౌడ్, అస్రార్‌బాషా, రవిశం కర్‌రెడ్డి, కత్తిశ్రీని వాసులు,రాము, విశ్వనాథచౌదరి, వెంకటేష్‌నాయక్, దేవానంద్, సూర్యనా రాయణ, కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, శ్రీనివాసుల నాయుడు, పలువురు ఎస్సైలు, ఆర్‌ఎస్‌ఐలు పోలీసు అమరవీరుల కుటు ంబాలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





